# ఏమో! ఎవరికి తెలుసు!

**కోలపల్లి ఈశ్వర్**





ఏదో ఒక నెంబర్‌కు డయల్ చేసి, రెండు క్షణాల తర్వాత "హలో" అందా అమ్మాయి.

ఇంక మాట్లాడ్డం మొదలుపెట్టింది. సల్వార్ కమీజ్ వేసుకుంది. కొంచెం పొట్టిగా, మోడ్రన్‌గా ఉంది. అందంగా ఉందని చెప్పడంకన్నా అందంగానే ఉన్నానని అనుకుంటోందని మాత్రం చెప్పొచ్చు ఆమె మాటల ధోరణిని బట్టి.

అవతల ఉన్నది ఆమె బాయ్‌ఫ్రెండేనని వెంటనే తెలిసిపోయింది. నేను న్యూస్ పేపర్ తిరగేస్తున్నాను. నాకంటే ఒక్క క్షణం ముందుగా ఆ టెలిఫోన్ బూత్‌లో అడుగు పెట్టిందామె. అందులోనూ ఆడపిల్ల కాబట్టి సరేలే ఫోన్ చేసుకుని వెళ్ళిపోతుంది కదా అని ఊరుకుండిపోయాను.

అయితే ఆ పిల్ల వరస చూస్తుంటే చాలాసేపే మాట్లాడబోతున్నదాని వలె కనిపించింది. అయినా సరే... ఓపిగ్గా కూర్చున్నాను.

"జగన్... జగన్... ఛీ..." అంది. గారాలు పోతోంది. అంతలోనే నవ్వుతోంది. క్షణంలో నిట్టూరుస్తోంది. వెంటనే కోపంతో ఊగిపోతోంది.

టెలిఫోన్ బూత్ ప్రొప్రయిటర్ వయసులో వున్న కుర్రాడు. అతనా అమ్మాయి వంకే చూస్తూ నవ్వుతూ ఉన్నాడు. కానీ ఆవిడ పట్టించుకుంటేగా...

"ఏయ్ స్టుపిడ్... నీకస్సలు కొన్షస్ కూడా హెల్పింగ్ నేచర్ లేదురా... ఎంత సేపట్నుండీ రిక్వెస్ట్ చేస్తున్నాను... కొంచెమ్ ట్రెయిన్ టిక్కెట్ తెచ్చి పెడితే అరిగిపోతావా... అదేరా... ఆ శాంతి అడిగితే ఎగురుకుంటూ రాసుకుంటూ పూసుకుంటూ వెళ్తావ్... నేనడిగితే చేయవ్! అంతేలేరా... నాకంటే అదే స్మార్ట్‌గా ఉంది కదా! దాని ఫిజిక్ నాకెక్కడిదిలే...."

"జగన్... నవ్వకు.... ఛంపేస్తా ఇడియట్ ... నువ్వలా నవ్వుతుంటే నాకెట్లా ఉందో తెల్సా? ఉరి పోసుకుని చచ్చిపోవాలనుంది... అదిగాక మళ్ళీ నవ్వుతున్నావ్.. ఒరేయ్... ఇదే లాస్ట్ టైమ్ నీతో మాట్లాడ్డం! ఫ్రెండట ఫ్రెండు... పెట్టేస్తున్నా...."

"మరి లేకపోతే ఏంటి? పో... ఆ శాంతితోనే ఊరేగు. నాతో నీకేం పనిలే... ఒరేయ్ ఒక్క రిక్వెస్టు రా... కనీసం శాంతికైనా హ్యాండివ్వకు...సర్లే పెట్టేస్తున్నా..."

ఆ అమ్మాయి అలా బెదిరిస్తున్నదే కానీ ఫోన్ మాత్రం పెట్టేయడం లేదు.

మరో ఇద్దరు కస్టమర్లు ఫోన్ చేద్దామని వచ్చారు. కానీ నిరాశగా వెనక్కి వెళ్ళారు.

చివరికి ఆరు కాల్స్ అంటే పద్దెనిమిది నిమిషాల తర్వాత ఫోన్ పెట్టేసి లేచి నిల్చుంది. వ్యానిటీ బేగ్ నుండి డబ్బు తీసిచ్చి స్టైల్‌గా బయటకి వెళ్ళిపోయింది.

"మెంటల్‌లా ఉందే..." అన్నాడు బూత్ కుర్రాడు.

"అమ్మా... అబ్బా... సంపాయించి ఇస్తున్నారుగా..." కామెంట్ చేశాడో కస్టమర్.

నేను నా పని కానిచ్చి బయటపడ్డాను.

బస్ స్టేషన్‌లో ఒకటే హడావుడి... చెవులు చిల్లులు పడేంత హోరు...

నేను స్లింగ్ బ్యాగ్‌ని భుజానికి తగిలించుకుని ముందుకు నడుస్తున్నాను.

సడెన్‌గా ఆ అమ్మాయి ప్రత్యక్షమైందక్కడ. వ్యానిటీ బ్యాగ్‌ని ముందుకు వేసుకుని చరచరా నడిచి వెళ్తోంది.

ఎటు వెళ్తోందీ అమ్మాయి? అని ఆసక్తిగా గమనించాను. ఆగి వెనక్కి చూస్తూ మళ్ళీ ముందుకు నడుస్తోంది. వెనక్కి తిరిగి చూశాను.

ఇద్దరు కుర్రాళ్ళు కొంచెం సిగ్గుగా తమని ఎవరూ గమనించడంలేదు కదా అన్నట్టుగా బిడియంగా అటూ ఇటూ చూస్తూ కాస్త దూరంలో ఆమెని ఫాలో చేస్తున్నారు.

ఆ అమ్మాయి ఒక లోకల్ బస్సు ఎక్కగానే, వాళ్ళూ ఆ బస్సు ఎక్కారు. వెళ్ళి బస్సు ముందు బోర్డు చూశాను. నేను వెళ్ళాల్సింది కూడా ఆ బస్సులోనే.

బస్సు ఎక్కాను. ఆ అమ్మాయి వెనక సీట్లో కూర్చుని మాట్లాడుతున్నారు వాళ్ళు ఆమెతో.

బస్సు బయలుదేరింది. ఐదు నిమిషాలతర్వాత సినిమా హాలు వద్ద బస్సు దిగాను. వాళ్ళు కూడా బస్సు దిగి థియేటర్‌లోకి నడిచారు.

ఆ అమ్మాయి భలే ఫాస్ట్‌లా ఉంది. వెళ్ళి కౌంటర్‌లో టిక్కెట్లు కొని లోనికి వెళ్ళింది. వెనకాలే వాళ్ళు... ఆ తరువాత నేనూ టికెట్ కొనుక్కున్నాను.

క్యాంటీన్‌లో టీ తాగి లోనికి వెళ్ళాను.

సరిగ్గా వారి వెనక వరుసలో వారి వెనకేనాకు సీటు దొరికింది.

ఎంత తమాషాగా ఉంది? ఆశ్చర్యపోయాను.

మళ్ళీ అంతలోనే అనిపించింది. ఇందులో ఆశ్చర్యం ఏముంది? కొన్ని సంఘటనలు అలా జరిగిపోతుంటాయ్.

టెలిఫోన్ బూత్‌లో ట్రెయిన్ టిక్కెట్టు అంటూ మాట్లాడిందంతా అబద్ధమన్న మాట! ఏమో ఊరికి వెళ్ళే ప్రోగ్రాం మానుకుని ఇలా సినిమాకు వచ్చి ఉంటుంది తన ఫ్రెండ్స్‌తో.

వాళ్ళు ఆమెని చూసి నవ్వుతున్నారు. అందులో ఒకడి పేరు మోహన్... ఆమె ఎడమ ప్రక్కనున్నాడు,

"కాదు మోహన్... కాదు మోహన్" అంటోంది.

కుడిపక్కనున్నవాడు కార్తీక్.

"ఇదిగో కార్తీక్... తంతాను నిన్ను ... వెధవా" అంటోంది.

సినిమా కాదు గదా కనీసం యాడ్స్ కూడా మొదలవలేదు.

"ఎంత పొగర్రా వాడికి..." అంది.

"ఆ జగన్‌గాడికా?" అన్నాడు మోహన్.

"అవున్రా... చూడు... ఎంత రిక్వెస్టు చేసినా అస్సలు విన్లేదు. పైగా నవ్వుతున్నాడు. వాడు ఆ శాంతి వలలో పడ్డాడు."

"అవును... అది మాకు పడలేదు. కానీ వాడికెట్లా పడిందంటావ్ రేణూ..." అన్నాడు కార్తీక్.

"షేపులున్నాయిగా! ముందూ వెనకా..." ఆశ్చర్యపోయాను. ఎంత ఫ్రీగా మాట్లాడుతోంది...!

"నువ్వు కూడా జిమ్‌కి వెళ్ళి షేపుల్ని పెంచుకోవచ్చుగా... దాన్ని చూసి ఏడుస్తావెందుకు?" అన్నాడు మోహన్.

"అంటే ఏంట్రా... ఇప్పుడు నాకు అందం లేదనా? స్ట్రక్చర్ లేదనా?" అంది కోపంగా.

"అలా మేమెప్పుడన్నాం? నువ్వే అలా అనుకుంటున్నావు కదా!"

"ఇంతకీ మీరేమనుకుంటున్నారు నా గురించి? అది చెప్పండ్రా..."

"నిజం చెప్పమంటావా?"

"నిజమే చెప్పండి..."

"టైమ్ పాస్ కయితే ఓ.కే.... కానీ లవ్వుకి నాట్ సూటబుల్..."

ఇద్దరూ నవ్వారు.

"కోపంతో సీట్లోంచి లేచింది రేణు.

"ఎంత మాటన్నార్రా నన్ను! ఇందుకేనా మిమ్మల్ని సినిమాకి తీసుకొచ్చింది. ఛీ..." అంటూ ఏడవసాగింది.

"ఏయ్... ఏయ్... ఏయ్...కూల్‌డౌన్... రేణూ... ఏదో సరదాకి... నిన్నేడిపించాలని అలా అన్నాను... అబద్ధం..." అన్నాడు మోహన్ ఆమెని చేయి పట్టి కూర్చోబెడుతూ.

"కాదు... కావాలనే అలా అన్నావ్. అయినా నిజమే కదా... నేను శాంతి అంత అందంగా లేను కదా! మిమ్మల్ని నమ్మినందుకు బాగా చేశారులే" అంటూ వెనక్కి ఒరిగి కళ్ళు మూసుకుంది.

వాళ్ళిద్దరూ ఇంకేం మాట్లాడలేదు.

సినిమా అయిపోయేదాకా అలాగే ఉందా పరిస్థితి. సినిమా అయిపోయింది.

అంతా బయటకొచ్చాక బై... సారీ" అంటూ ఆ ఇద్దరూ వేగంగా నడుస్తూ ఎటో వెళ్ళిపోయారు.-

రేణు బస్సెక్కి వెళ్ళిపోయింది.

అదే రోజు విచిత్రంగా మరోమారు రేణు నా కంటపడింది.

ఆ రోజు శుక్రవారం కావడంతో సాయంత్రం చీకటి పడ్డాక భద్రకాళి ఆలయానికి వెళ్ళాను.

ఒక పక్క చెరువు... చుట్టూ చిన్నచిన్న కొండల నడుమ వున్న ఈ ఆలయానికి నిత్యం భక్తులు వస్తూనే ఉంటారు. ఇది నగరం మధ్యలో రోడ్డుకి రెండు ఫర్లాంగుల దూరంలో ఉండడంతో రాకపోకలకి కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

ఎక్కువగా ఇక్కడికి వచ్చేవాళ్ళు ఇక్కడ ప్రకృతి సౌందర్యాన్ని ఎంజాయ్ చెయ్యడానికి ఇష్టపడి వస్తారేమో అనిపిస్తుంది. ఎంతో ప్రశాంతంగా ఉంటుందిక్కడ.

రోడ్డుమీద ఆటో దిగి నడుచుకుంటూ



## ప్రియదత్త

సకుటుంబ సచిత్ర వారపత్రిక

**29-10-2003 దీపావళి సంచికగా వెలువడుతుంది!**

ఈ సంచికకి పరిశీలనార్థం పంపే ప్రత్యేక వ్యాసాలు, కార్టూన్‌లు, కవితలు అక్టోబర్ 11వ తేదీలోగా పంపవలసినదిగా మనవి చేస్తున్నాము.

-సం॥



## పెద్ద మనసు!

ఎన్ని అవంతరాలొచ్చినా ఒప్పుకున్న పని పూర్తి చేస్తానని బిగ్‌బి చెబుతున్నాడు. ఒకప్పుడు తన కోడలవబోయి, మధ్యలో వ్యవహారం బెడిసి, ఇప్పుడు మరో ఇంట కాలు పెట్టబోతున్న ముంబాయి నటి కరిష్మాకపూర్‌తో కలిసి నటించడానికి ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేస్తానని చెబుతున్నాడు అమితాబ్. తనింట కోడలిగా అడుగు పెడుతుందనుకున్న సమయంలో ఆమెతో పాటు కలిసి నటించడానికి ఒప్పుకున్న సినిమాలు కొన్ని ఉన్నాయి. ఇప్పుడు పెళ్ళి చెడిపోవడంతో ఆ ఇద్దరూ కలిసి నటించరని అందరూ ఊహించారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేస్తానని ఆమెతో పాటు కరిష్మా కూడా చెప్పడంతో నిర్మాతలు గుండెల నిండా ఊపిరి పీల్చుకున్నారట.

వెళ్ళాను గుడికి.

దేవుని దర్శనం చేసుకుని బయట చెరువు గట్టుపై అమర్చిన సిమెంటు బెంచీలలో ఒకదానిపై కూర్చుని చెరువు వంక చూస్తున్నాను.

చెరువు అవతలి వైపున్న విద్యుత్ స్తంభాల దీపాల వెలుగులు చెరువులో ప్రతిఫలిస్తూ ఆ దృశ్యం ఎంతో మనోహరంగా కనిపిస్తోంది.

అంతలో పక్కన మాటల శబ్దం విని పక్కకి తిరిగి చూశాను.

ఆ సిమెంటు బెంచీపై ఒక నడివయసు భార్యాభర్తలు కూర్చుంటున్నారు. వారితో పాటే వచ్చిన రేణు కొబ్బరి చిప్పని బెంచీపై కొట్టి ముక్కలు తీస్తున్నది.

ఇప్పుడు రేణు, చీర, జాకెట్‌లో ఎంతో సౌమ్యురాలిగా, అమాయకత్వం, నిండుదనం మూర్తీభవించిన దానిలా కనిపిస్తోంది.

ఈవిడేనా ఆ చలాకీగా తిరిగిన కాలేజీ అమ్మాయి అని ఆశ్చర్యం కలుగుతోంది.

అంతలో రేణుని చూసి అక్కడికి వచ్చారు మరో ఇద్దరమ్మాయిలు.

వాళ్ళు నవ్వుతూ పలకరించుకున్నాక, 'మమ్మీ... డాడీ... ఒక్క నిమిషం ఫ్రెండ్స్‌తో అలా తిరిగొస్తానేం...' అని వారికి చెప్పి, తన ఫ్రెండ్స్‌తో కలిసి అటుగా వెళ్ళింది రేణు.



ఆ తరువాత కొద్దిసేపటికి మరో నడి వయస్కుడు అక్కడికి వచ్చాడు.

"ఏం రాజేశ్వరం... కులాసాయా?" అన్నాడా వచ్చినతను.

"రారా రంగాచారీ... బాగున్నావా? ఒక్కడివే వచ్చావేం? చెల్లాయేదీ?" అన్నాడు రేణు తండ్రి కొద్దిగా జరిగి.

"తనకి ఒంట్లో కాస్త నలతగా ఉంటే... నేనొక్కడినే వచ్చానులే..." అంటూ అతని పక్కన కూర్చున్నాడాయన.

వారిద్దరూ కబుర్లలో పడ్డారు. రేణు తల్లి లేచి మరో బెంచీపై కూర్చుంది.

"మీ అమ్మాయి కూడా వచ్చిందా?"

"రేణు కూడా వచ్చింది... తన ఫ్రెండ్స్ కనిపిస్తే అలా వెళ్ళింది..."

"చదువుతోందా?"

"ఆఁ... ఆఁ.... చదువులు తప్పుతాయా? దాని చదువు కోసమే కదా నేనన్ని కష్టాలు పడుతున్నదీ!"

"అవునా?"

"ఇంటర్మీడియటే అయినా లక్ష రూపాయలు అవుతోంది. నాదా చిన్న వ్యాపారం! ఉదయం లేచి కూరగాయలు బండిపై పెట్టుకుని నాలుగు వీధులు తిరిగి అమ్ముకుని రావాలి. ఇంటి దగ్గర మీ చెల్లెలు ఏవో జాకెట్లు, లంగాలు కుట్టి తానూ కొంత తోడవుతోంది. దీని చదువులకే ఇంతింత డబ్బు అయిపోతోంది. ఇంక దీని పెళ్ళికి నాకున్న ఆ పెంకుటిల్లు అమ్ముకోక తప్పదేమో!" అన్నాడు రేణు తండ్రి బాధగా.

అతని మాటలు వినగానే నా గుండెని ఎవరో పిండివేసినట్లనిపించింది.

ఇవీ ఈనాటి తల్లిదండ్రుల అవస్థలు. పిల్లల చదువుల కోసం అహరహం శ్రమించి, తమ సుఖ సంతోషాలని త్యాగం చేసుకోవాల్సిందే....

## 'నాని' రాక వాయిదా

ఆంధ్రా డ్రీం బాయ్ మహేష్‌బాబు, బాలీవుడ్ భామామణి అమీషాపటేల్ నటించిన చిత్రం విడుదల డిసెంబర్‌కి వాయిదా వేశారట. 'నాని' అక్టోబర్‌లో వస్తాడని ఎదురు చూసిన మహేష్ అభిమానులకు ఇది చేదు వార్త. ఇప్పటికే గరం గరం ఫోటోలతో యువతని ఆకట్టుకున్న నాని వాల్‌పోస్టర్లు యూత్‌ని యమా ఆకట్టుకున్నాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.




"ఆంధ్ర భాష"ను ప్రోత్సహించడమంటే?

ఇడియట్, ఫూల్, రోగ్, రాస్కెల్ అన్న 'టైటిల్స్'తో సినిమాలు తియ్యడం!

* * *

సినిమా పాటల "సాహిత్యం" ఎంతవరకు "ముందంజ" వేసింది?

"లే... లే... లేపమన్నావా..." నుంచి "కన్నెడిన్నరిస్తావా?" వరకు!

* * *

థియేటర్‌లో "ట్రాజెడీ సినిమా" ఆడుతున్నట్లు ఎలా తెలుస్తుంది?

ఆట సమయంలో, థియేటర్ నుంచి "నీళ్ళు" బయటికి వస్తున్నప్పుడు!

* * *

"సంసారాలు" విడిపోతే ఎవరికి లాభం?

"గ్యాస్ స్టవ్"లు తయారుచేసినోడికి!

* * *

ప్రతి కథా "కంచి"కి వెడుతుంది ఎందుకు?

కామాక్షీదేవి గుళ్ళో "ప్రసాదం" తినడానికి!

* * *

"ముందుచూపు" గల "ఇల్లాలు" ఎవరు?

"క్లబ్"కెళ్ళే భర్తకి, "పర్స్"తో పాటు "గోచీగుడ్డ" కూడా అందించేది!

* * *

"ఆడశిశువు" తల్లి గర్భంలో ఎక్కువ "కాలం" ఉంటుందెందుకు?

బయట పడ్డాక ఇక "రెస్ట్" ఉండదని!

* * *

అతి "సుకుమారి" అయిన "స్త్రీ" ఎవరు?

"బుగ్గ" మీద "మల్లెపువ్వు" విసిరితే "అబ్బా" అనేది!

* * *

అందురాలైన "పెళ్ళికూతురు" "వారడేసి కన్నులు" గల "కన్నెపిల్ల"గా ఎప్పుడు కనబడుతుంది?

మామగారు "వరకట్నం"గా "ఇంపాలా" కారు కొని ఇచ్చినప్పుడు!

* * *

అన్ని విద్యలూ వచ్చేది ఎవరికి?

"సినీ హీరో"కి!

కానీ వీళ్ళ కష్టాలూ కన్నీళ్ళూ ఆ పిల్లలకు తెలియవు... ఎదురుగా కనిపిస్తున్నా అర్థం చేసుకోలేరు.

ఉదయం నుండి రేణు ఏం చేసిందో తెలిస్తే ఈ అమాయక తల్లిదండ్రులెంత బాధపడతారో కదా అనిపించింది.

అర్థం పర్థం లేని స్నేహాలూ... ఇష్టాలూ... ప్రేమలూ... పార్టీలూ...

ఆ అమ్మాయి ఈ రోజు వంద రూపాయలు తన స్నేహం పేరు మీద తగలేసింది. ఎందుకోసం? ఏమి సాధించాలని?

వంద రూపాయలు సంపాదించటానికి ఆమె తల్లిదండ్రులు ఎంత కష్టపడాలి!

కళ్ళముందు జరిగితే తెలిసింది ఆమె తిరుగుళ్ళ సంగతి...

ఇలా రోజా ఎంత డబ్బు, కాలం వృథా చేస్తోందో కదా! ఎవరికి తెలుసు?

ఒక్క రేణు ఏమిటి... ఇలా ఎందరో యువతీ యువకులు ఎంజాయ్‌మెంట్, స్నేహాల పేరున తమ తల్లిదండ్రులని ఎంతగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారో...

తప్పు ఎవరిది?

ఈ చదువులదా? కన్నవాళ్ళ గుడ్డి ప్రేమదా? బాధ్యత పేరు మీద పిల్లల స్వేచ్ఛకి అధిక ప్రాధాన్యమిచ్చి వారు కోరిందల్లా అందిస్తున్న కన్నవారి అమాయకత్వానిదా?

ఈ ఆలోచనలతో మనసు కకావికలమైంది.

అదిగో రేణు వస్తోంది. ఎంత నటన? ఏమీ తెలియనిదానిలా... ఎంతో బుద్ధిమంతురాలిగా...

"బాగున్నారా అంకుల్..." అని అడుగుతోందాయన్ని.

"ఆహా ఎంత వినయం... ఎంత విధేయత... మా వాడూ ఉన్నాడు... ఎందుకు తిరుగుబోతు వెధవ! ఎప్పుడూ ఫ్రెండ్స్, సినిమాలు అంటూ ఊరిమీద పడి తిరుగుతుంటాడు..." అంటున్నాడాయన.

ఆయన అమాయకత్వానికి నవ్వాలా? ఏడవాలా?

అందరూ అందరే అని ఆ పెద్దమనిషికి ఎలా అర్థం అయ్యేలా చెప్పాలి.

భారంగా నిట్టూర్చి అక్కణ్ణుంచి లేచాను.

గుడి దాటి బయటకు వస్తుంటే ఒక్కసారిగ నాలో ఏదో భయం ప్రవేశించి, నన్ను కలవరపెట్టసాగింది.

నేనొక ఎరువుల కంపెనీ సేల్స్ ఆఫీసర్‌ని క్యాంపులమీద ఇలా ఊళ్ళు తిరగడం నాక పరిపాటే.

అక్కడ మా ఊళ్ళో నా కూతురు కూడ ఇంటర్ మొదటి సంవత్సరం చేస్తోంది.

తను కూడా మరి రేణులా...?

ఏమో? ఎవరికి తెలుసు?

లేదు... లేదు... నేనిక జాగ్రత్తగా ఉండాలి.

ముందుగా రోడ్డుమీద టెలిఫోన్ బూత్ ఏదైన చూసి... నా భార్యతో మాట్లాడాలన్న ఆలోచనత నా నడక వేగం పెంచాను.